ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phone: Editorial—71127
Office: Three Lines—71128
Regd. No. H/SD-4 ఉదయం •
Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

| | | |
|---|---|---|
| క్యాజువల్ | 249 సెం. మీ. వరకు సెం. మీ. | 1.40 |
| కంట్రాక్టు | 250 సెం. మీ. 12 నెలలకు | 2.30 |
| కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు | | 5.50 |
| కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ. | | 4.40 |
| ప్యానల్స్, క్యాజువల్ | | 22.00 |
| కంట్రాక్టు 120 ప్యానల్స్ 12 నెలలు | | 27.50 |

(సర్‌చార్జి 20% అదనం)
వివరాలకు: ఆడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్

# ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి




సంపుటి : 15 సంచిక 31 • సికిందరాబాద్ 1—11—1974 శుక్రవారం • 4 పేజీలు : 18 పైసలు

# అప్పర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌లో పేలుడువల్ల 43 మంది మృతి

## మరి 36 మందికి గాయాలు : అల్లాబాద్ సమీపాన ఘోరప్రమాదం

న్యూఢిల్లీ, అక్టోబర్ 31 (పి టి ఐ) లెవ్వటాన్ అక్కడికి తేదుకొన్నది. అల్లాబాద్‌నుండి రిలేమెడికల్‌బ్యాసతో ఉన్నవారిలోనుండి, దాక్టర్లు ప్రమాదస్థలానికి హుటాహుటిన వెళ్ళారు. స్థానిక సివిల్ పోలీసు అధికారులు కూడా వెంటనే అక్కడికి వెళ్ళారు

రైల్వేలాఖా ఉపమంత్రి శ్రీ జుదా సింగ్, రైల్వేబోర్డు సభ్యుడు శ్రీ బి. ఎస్. జాల్ స్పెషల్ ట్రెయిన్‌లో రిలీఫుండి ప్రమాద స్థలానికి బయలుదేరారు మరి కొందరు అధికారులు ప్రత్యేక విమానంలో వెళ్ళారు

లక్నోలోని రైల్వే భద్రతాదికారి శ్రీ హెచ్ ఎస్. జామన్ తన ప్రమాదం, నవంబర్ తొలుండి దర్యాప్తు జరుపుతారని ఉత్తర రైల్వే ప్రకటించింది.

### రాష్ట్రపతి సంతాపం

ఈ ప్రమాదంపట్ల రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహమద్ తమ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

ఈ ప్రమాదంలో గాయపడినవారికి, మృతుల కుటుంబాలకు సహాయం చేయడానికి సర్వవిధాలా కృషి జరుగుతున్నదనీ తాను విశ్వసిస్తున్నట్టు రైల్వేమంత్రికి పంపిన సందేశంలో రాష్ట్రపతి పేర్కొన్నారు మృతుల కుటుంబాలకు తన సానుభూతి తెలియజేయవలసిందిగా ఆయన కోరారు

మృతుల కుటుంబాలకు, గాయపడినవారికి తమ సానుభూతి తెలుపుతూ రైల్వే మంత్రి సందేశం పంపారు. నష్టపడిన కుటుంబాలకొత్తదంలో పేర్కొన్నరీతిన పరిహారాన్ని వెంటనే చెల్లించవలసిందిగా అయన ఆదేశాలు జారీచేశారు.

## 'అమెరికా విధానంలో మార్పు శూన్యం'

### కిసింజర్ పర్యటనపై కమ్యూనిస్టుపార్టీ వ్యాఖ్య

న్యూఢిల్లీ, అక్టోబర్ 31 (పి. టి. ఐ.)

కిసింజర్ పర్యటనవల్ల భారతదేశంమీద యాంలో అమెరికా విధానం ఏమాత్రంమార లేదని మితవాదపు కమ్యూనిస్టుపార్టీ అభిప్రాయపడింది

ఈ పాంతంలో "ప్రధానమైన రాజ్యాంగ సమస్య" మెదలైన రీతులలో భారత దేశాన్ని కిసింజర్ పొగిడినప్పటికీ, మన జాతీయ శ్రేయస్సుకు సంబంధించిన ప్రధానమైన సమస్యలపై అమెరికా వెంటనే యిదాకరం గానే ఉన్నదని పార్టీ కేంద్ర కార్యదర్శి ఎస్ కె. కృష్ణన్ అన్నారు

పాకిస్తాన్‌కు వేరుగా లేదా ఇరాన్ సౌదీ అరేబియాల గుండా ఆయుధాలు సరఫరా చేసే పనికి ఉండదనేది కిసింజర్ మూడవ పాయింగానూ చెప్పలేదనీ, దీగోగార్షియా స్థావరంవివయంలో కిసింజర్ తమ వైఖరికి కట్టుబడి ఉన్నారనీ ఆయన అన్నారు

కిసింజర్ రిక్షాలో ఉన్నప్పుడే, పోర్టు గేట్, ప్రెయిన్ ఇబలీ దేశాలలో సి ఐ ఎ దోపిడీపాత్ర గురించి కార్మికవిద్యార్థులు ఆందోళన జరిపారనీ ఆయన అన్నారు

రేపు మధ్యాహ్నం ఆయన ఢిల్లీనుండి కొలంబో వెళతారు.

ఎప్పటి కమిటీయవజన పెదరేవనకు కెందన సుమారు అరడజన్‌మంది నల్ల జండాలు ప్రదర్శన జరిపారు

## నేడే ప్రధాని ఇందిర, సిరిమావో చర్చలు

### అణ్వాస్త్ర రహిత మండలం ప్రతిపాదన ప్రాముఖ్యం వహించే సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 31 (పి టి ఐ)

దక్షిణాసియాను అణ్వాస్త్ర రహితమండలంగా రేయాలనే పాకిస్తాన్ ప్రతిపాదన భారత ప్రధాని ఇందిరాగాంధీ శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే నేడక్కడ గంటసేపు జరిపనున్న చర్చలలో ప్రాధాన్యత వచ్చే అవకాశం ఉన్నది.

పెకింగ్‌నుండి స్వదేశానికి తిరిగి వెళుతూ శ్రీమతి సిరిమావో నేడక్కడికి వచ్చారు

శ్రీనగర్‌నుండి నేడు ఉదయమే తిరిగి వచ్చిన ప్రధాని ఇందిరాగాంధీ విమానాశ్రయానికి వచ్చి శ్రీమతి సిరిమావోకు స్వాగతం చెప్పారు

శ్రీలంకలోని భారతజాతీయుల సమస్యపై గత జనవరిలో శ్రీమతి సిరిమావో ఢిల్లీకి వచ్చినప్పుడు తుదుర్చుకొన్న ఒప్పందం అమలును వారుయిలు సి హా తలోకనం చేస్తారు

గత నెలలో శ్రీమతి సిరిమావో పాకిస్తాన్ సందర్శించిన సందర్భంలో దక్షిణాసియాను అణ్వాస్త్రరహిత మండలం చేయాలనే తన ప్రతిపాదనను ప్రధాని భుటో అమెకు వివరించారు

అసందర్భంలో వెలువడిన సంయుక్త ప్రకటనలో భుటో ప్రతిపాదన గురించి శ్రీమతి సిరిమావో అభిప్రాయాలు కాని, వ్యాఖ్యలుకాని లేవు

ప్రతిపాదనపై దక్షిణాసియా దేశాలు చర్చించి అణ్వాస్త్రరహిత మండలానికి నిర్మాణ విషయంలో ఏకాభిప్రాయానికి వచ్చినట్లయితే ఐక్యరాజ్యసమితిలో ప్రస్తావించాలని భారతదేశం భావిస్తోంది ఉన్నది దక్షిణాసియా మండల ప్రతిపాదనకు, ఏదో ఒక్క దేశం తన ఇష్టానుసారం నిర్వచనం చెప్పగూడదని భారతదేశం స్పష్టంగా పేర్కొన్నది

శ్రీలంకలోని భారత జాతీయుల తరలింపు సమస్యపై చర్చలు జరిపేటప్పుడు ఈ అంశం కూడా ప్రస్తావనకు వస్తుందని భావిస్తున్నారు

## నాగపూర్‌లో 'పోటీ' విధానసభ ఏర్పాటుకు నిర్ణయం

నాగపూర్, అక్టోబర్ 31 (పి టి. ఐ.)

మహారాష్ట్ర జాతక సత్ర సమావేశాలు ప్రారంభమయి సవజలకు 18వ తేదీన నాగపూర్‌లో "పోటీ" విధానసభ సమావేశాలు ఏర్పాటు చేయాలని నాగపూర్ జన సంపర్క సమితి నిర్ణయించింది.

ఆ సమావేశాలు ప్రతిష్ఠంభన ఎదుర్కొని, సంబంధంలేదని మహారాష్ట్ర వేదలకు సీపీ కన్వీనర్ రంజన్‌సింగ్ ఆ దినాన్ విజ్ఞప్తి చేసారు

## జయప్రకాశ్‌తో చర్చలకు కేంద్ర నాయకుల యోచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 31 (పి టి ఐ)

జయ ప్రకాశ్‌తో ఏ విధంగా చర్చలు జరపాలనే విషయంపై ఇంకా నిర్ణయానికి రాకపోవడం కనిపిస్తున్నప్పటికీ, బీహార్ సమస్య పరిష్కారానికి ఆయనతో ముఖాముఖి చర్చలు జరపడం మంచిదని కేంద్రనాయకులు భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఇందిరా-జయ ప్రకాశ్ చర్చలు ప్రతిపాదనను శ్రీ జగజీవన్‌రామ్ ఈ నెలలోనే జరిగిన తిరిగి వచ్చిన తరువాత కొందరు సీనియర్ కేంద్ర నాయకులు కలిసి వివరించినట్లు తెలుస్తున్నది

ఉపయుక్తమైన వాతావరణం ఏర్పాటుకు జరిగిన యత్నాలు లోగడ ఫలించలేదు.

శ్రీ జయ ప్రకాశ్‌తో మాటాడ వలసిన దీనా తన మిత్రుడూ, రాజ్యసభలో ఇండిపెండెంట్ సభ్యుడూ అయిన శ్రీ జాపిరద్దిన్ కేంద్రమోమంత్రి అహ్మద్‌నందరిడి గత వారం కోరారని శ్రీ పాపిరెడ్డి పాట్నా వెళితే జయ ప్రకాశ్ వ్యవధి లేకపోయిందనీ, వివరాలు ఈనెల 24వ తేదీన పాట్నా నుండి ఢిల్లీ వస్తూ వారిద్దరూ విమానంలో కలసి మాటాడారనీ తెలిసింది విమానంలో శ్రీజయప్రకాశ్‌తరువాతనీటు శ్రీపాపిరెడ్డికోలిచేటు ఢిల్లీ రోక్కంచేసుకున్నదని కూడా తెలిసింది

చర్చలకు సంబంధించి మూడు ఎత్తుగడలు తీసుకోవాలనుకోవడే ప్రతిబంధకంగా ఉన్నట్టు కనిపిస్తున్నది

## "దేశ స్వాతంత్ర్యానికి భంగం కలగకుండా చూడడం అవసరం"

### పటేల్ శతజయంతి ఉత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ ప్రధాని ఉద్బోధ

న్యూఢిల్లీ, అక్టోబర్ 31 (పి టి ఐ)

జాతీయ రాజకీయ రంగంలోని తెడుగుల నిర్మూలనకు పోరాడాలనీ దేశ పౌరులందరి కర్తవ్యమనీ అయితే దానివల్ల స్వాతంత్ర్యానికి భంగకలగకుండా చూడడం అవసరమని సర్దార్ జాతీయ నేడు ఇక్కడ అన్నారు

ఎర్రకోటలో సర్దార్ పటేల్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా అధ్యక్షత వహించిన ప్రధాని శ్రీమతి గాంధీ తమ అధ్యక్షోపన్యాసంలో పటేల్ పరిస్థితులలో పౌరులందరూ ధృఢ సంకల్పంతో దేశ సమైక్యతను కృషిచేయాలని కర్తవ్యపరిపాలనం భారతదేశ ఐక్యతకు పురాణులు పటేల్ కృషి అన్నారు

సర్దార్ పటేల్‌తో తమ కుటుంబానికి గల పరిచయాన్ని గురించి జ్ఞాపకాలను శ్రీమతి గాంధీ తమ తండ్రి నెహ్రూ సర్దార్ పటేల్‌ల మధ్య అభిప్రాయభేదాలు వచ్చినా అవి కేవలం ఆలోచనా ధోరణులు భిన్నాభిప్రాయాలే కాని ప్రాణమిత్రులు అన్నారు

సర్దార్ పటేల్ రైతులు, కార్మికుల పక్షానికి కృషి చేసారని, తమ తండ్రి అయిన జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో గానూ లేని రీతి ఉపప్రధానిగా పనిచేసారని, ఆయన ఆరోగ్యకరమైన విమర్శకు ప్రోత్సాహం ఇచ్చేవారని ప్రధాని శ్రీమతి గాంధీ తమ అధ్యక్షోపన్యాసంలో పటేల్ పరిస్థితులలో పౌరులందరూ ధృఢ సంకల్పంతో దేశ సమైక్యతను కృషిచేయాలని కర్తవ్యపరిపాలనం భారతదేశ ఐక్యతకు పురాణులు పటేల్ కృషి అన్నారు

సర్దార్ పటేల్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా అధ్యక్షత వహించిన ప్రధాని శ్రీమతి గాంధీ తమ అధ్యక్షోపన్యాసంలో పటేల్ పరిస్థితులలో పౌరులందరూ ధృఢ సంకల్పంతో దేశ సమైక్యతను కృషిచేయాలని కర్తవ్యపరిపాలనం భారతదేశ ఐక్యతకు పురాణులు పటేల్ కృషి అన్నారు

## మహామాయ ప్రసాద్ సిన్హా అరెస్టు

రాంచీ, అక్టోబర్ 31 (పి టి ఐ)

బీహార్ మాజీముఖ్యమంత్రి మహామాయ ప్రసాద్ సిన్హాను అంతరంగిక భద్రతాచట్టం కింద నేడు అరెస్టు చేసారు.

జయ ప్రకాశ్ విజ్ఞప్తిపై కాంగ్రెసేతర, అసెంబ్లీ సభ్యత్వానికి కూడా ఆయన రాజీనామా చేసారు

నవనిర్మాణసమితి నాయకుడు విద్యార్థి నేత తిహాడీని కూడా పాట్నాలో నేడు అరెస్టు చేసారు

## పాలస్తీనాను ఇజ్రాయెల్ గుర్తించక తప్పదని అన్వర్ సాదత్ ప్రకటన

కైరో, అక్టోబర్ 31 (పి ఎస్ ఐ)

అమెరికా విదేశాంగమంత్రి హెన్రీ కిసింజర్ ఇటీవల మధ్య ప్రాచ్య దేశాలు పర్యటించినప్పుడు సినాయ్ ద్వీపకల్పం నుండి ఇజ్రాయెల్ ఉపసంహరణ గురించి కొత్త ప్రతిపాదనను చేశారని ఈజిప్టు అధ్యక్షులు అన్వర్ సాదత్ నేడు తెలిపారు.

మొదటిలో జరిపిన త్రిపక్ష సమావేశంలో అరబ్ నాయకులు తమ్మ పాలస్తీనా పరిస్థితిని గురించి చర్చించారు. ప్రధానంగా అన్నిరంగాలనుండి ఉపసంహరించుకోవాలని కోరారు.

జోర్డాన్ పశ్చిమ గట్టుప్రాంతం నుండి తమవారిని ఉపసంహరించు కొనడానికి ఇజ్రాయెల్ నిరాకరించిన విషయం ఒకవైపే కనిపిస్తోంది కాగా అరబ్ త్రిపక్ష సమావేశంలో పాలస్తీనా కొత్తరాజ్యం ఆవిర్భవించవలసి జోర్డాన్ నది పశ్చిమగట్టు ప్రాంతంపై పాలస్తీనా విముక్తిపొందవ షరతు కొనుమను గుర్తించినదని ఈజిప్టు అధ్యక్షులు పొదత్ తెలిపారు.

ఇజ్రాయెల్ అరబ్‌రాజ్యాల నిర్ణయాలను పట్టించుకోలేదని వారనుకుంటున్నారు. అదే పరిస్థితిలో ధృఢవిశ్వాసంతో ఈజిప్టు సినాయ్ పాలస్తీనా జోర్డాన్ కలిసి ప్రస్తావించగా అరబ్ త్రిపక్ష సమావేశంలో పాలస్తీనా కొత్తరాజ్యం ఆవిర్భవించవలసి అని ఐదు అరబ్‌దేశాలన్నాయని అది గ్రహించాలని సాదత్ అన్నారు.

## యు.పి.మంత్రిజైస్వాల్ రాజీనామా ఆమోదం

లక్నో, అక్టోబర్ 31 (పి టి ఐ)

దిన్న భూకమతాలపై కనుపుకుదిరిన తరువాత నిరసనగా ఆరోగ్యమంత్రి పదవికి రాజీనామా జైస్వాల్ సమర్పించిన రాజీనామాను ఉత్తర ప్రదేశ్ గవర్నర్ డాక్టర్ చెన్నారెడ్డి నేడు ఆమోదించారు.

## జిల్లాకాంగ్రెస్ కమిటీల సభ్యుల పూర్తిజాబితా ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 31

జిల్లా కాంగ్రెస్ కమిటీల సభ్యుల పూర్తి జాబితాను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ వి. వెంకటనారాయణ నేడిక్కడ ప్రకటించారు

ఈ జాబితాను ఎ ఐ సి సి అధ్యక్షుడు ఆమోదించారనీ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు పార్లమెంటు సభ్యులు, జిల్లాలో మహిళా విభాగం కన్వీనర్లు ఈ కమిటీలలో ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉంటారని ఆయన వివరించారు

ఇప్పుడు ఏర్పాటైనవన్నీ అడ్‌హాక్ కమిటీలేనని, ఈ సంవత్సరాంతంలో సభ్యులను చేర్చేందుకు కార్యక్రమం మొదలైనదని పిమ్మట మార్చిలోగా పార్టీ సంస్థాగత ఎన్నికలు జరగగలవని ఆయన అన్నారు

నవంబర్ 2వ తేదీనాటికి పి సి సి కార్యవర్గం సమావేశమై, నగర మున్సిపల్ కార్పొరేషన్లకు జరిగే ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ పోటీచేసే విషయం చర్చించి ఖరారయినికి రాగలదని ఆయన తెలిపారు

నగర కాంగ్రెస్ కమిటీలో దిగువ పేర్కొన్న 114 మంది సభ్యులున్నారు

అధ్యక్షుడు: శ్రీ ఎస్ ఆర్ వెంకటేశం

ఉపాధ్యక్షులు: శ్రీయుతులు ఎమ్ కాలయ్య, ఎమ్ ఎ సుకూర్, ఎ రాములు కాదర్ ఖాన్, కార్యదర్శులు: శ్రీయుతులు వి ఎమ్ రావ్, వి. కృష్ణ, సి రాజుద్దీన్ హుసేన్ అల్వారీ, ఎస్. యాదగిరి, కోశాధికారి: మహమ్మద్ ఇస్మాయిల్

సభ్యులు: శ్రీయుతులు కె నీలయ్యగౌడ, ఇంగారపు సిలాల్‌గుప్త, కోదండరామరెడ్డి, దయానంద్ సుబ్బారావు, ఎమ్ ఆర్ శ్యామరావు కె ఎస్ నారాయణ, డి పరశురాం, కోటాగిరి కృష్ణస్వామి, వీరమల్లారెడ్డి ఎన్ ఎల్ యాదయ్య స్వామి డి రామస్వామి జి రుక్మయ్య ఎమ్ వెంకటేశం వి ఎస్ రావు నాయక్ సింగ్‌పర్సార్, జోగాజన్ సలాలుద్దీన్ జి. బాలరాజ్, మజీద్‌ఖాన్, సి హెచ్. వెంక

(మిగతా 2వ పేజీలో)

## "దేశసమైక్యత పరిరక్షణే పటేల్‌కు తగిన శ్రద్ధాంజలి"

### నగర సభలో ప్రసంగిస్తూ ముఖ్య మంత్రి అభిభాషణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 31

రాజకీయ పక్షాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ మహోన్నతుడని ముఖ్యమంత్రి నెంగళరావు నేడు నిలుకొట్టారు.

అల్పమైన అడపె నిరిరరాష్ట్రాలు తగవులాడుకుంటున్న నేడు పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, సమైక్య భారతానికి యే సంకల్పనేసిన తరి శాశ్వతమైన ఆ యన కృషిని పరిశీలిస్తే పటేల్ గొప్పతనం మీదట్టి స్పష్టమవుతుందని భారతదేశ సమైక్యతను పరిరక్షించి, మరింత సుదృఢపరచి కొనుకోవడం ఆయనకు తోడుగ అర్పించిన తానికి సరియైన నివాళులర్పించినట్లవుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

పటేల్ స్మారక సమితి అధ్యక్షులు నేడు ఇక్కడ తిలక్ రోడ్‌లో ఏర్పాటైన పటేల్ శతజయంత్యుత్సవ సభలో పసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు

ఒక్కరకపు కొట్టు విందకుండా అన్ని సంస్థానాలనూ విలీనంచేసి సమైక్య భారతాన్ని ఆయన నిర్మించగలిగారు అని అభిప్రాయపడినా ఉన్నవుడికి జవహర్‌లాల్ పటేల్ ఉపయుక్తులు కలసికట్టుగా పని చేసారని సమైక్యభారతాన్ని ఆయన ఎలా నిర్మించిందీ పూర్వ హైదరాబాద్ పరిణామాలనుంచి నేర్చుకోవలసి ఉన్నదని ముఖ్యమంత్రి అన్నారు

పి సి సి అధ్యక్షుడు వీ వెంకటరామయ్య కె నెమ్మ ముఖ్యమంత్రి పసంగించారు.

కార్మిక మంత్రి అంజయ్య, సమితి అధ్యక్షుడు కె పీతయ్యగుప్త కూడా పసంగించారు

## కొల్లేరు అభివృద్ధికి బహుళార్థ సాధకపథకం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 31

కొల్లేరు పాంతం పరిధిలో ముఖ్యమంత్రి రాష్ట్ర పభుత్వం పరిశీలిస్తూ రూపొందించిన బహుళార్థ సాధక పథకాన్ని రూపొందించిన

ఈ విషయాన్ని నిల్లడనూ మధ్యాహ్నం జరిగిన వివరాల మంత్రి జానారెడ్డి తెలిపారు. ఈ పథకంలో విద్యాభివృద్ధి యాంత్రికీకరణ అభివృద్ధి, మత్స్యపరిశ్రమాభివృద్ధి తదితరాలు మిళితమవుతాయని అన్నారు నవంబర్ 2వ తేదీన ముఖ్యమంత్రి ఆ పాంతాన్ని సందర్శిస్తారు

## ఢిల్లీకి ప్రధాని తిరిగిరాక

న్యూఢిల్లీ, అక్టోబర్ 31 (పి టి ఐ)

శ్రీనగర్ ఎయిర్ పోర్టులో కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్నారు. ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడక్కడికి తిరిగివచ్చారు

ఏజంటు నియామకం

తి. 1-11-1974వ తేదీ నుండి రామగుండం (కరీంనగర్ జిల్లా)లో

శ్రీ మహమ్మద్ అజీముద్దీన్

గారిని మా పత్రికలు, అంగ్ల దిన పత్రిక "దక్కన్ హెరాల్డ్", తెలుగు దిన పత్రిక "ఆంధ్రభూమి" తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు ఏజంటుగా నియమించడమైనది.

సర్క్యులేషన్ మేనేజర్

## పంచాంగం

శుక్రవారం-నవంబరు 1

శ్వ సిద్ధి శ్రీ శోభకృత్ సంవత్సర దక్షిణాయన శరదృతువు కార్తీక మాసం శుక్ల పక్షం తిథి ఉదయం గం. 6-28 నిలం వరకు తదుపరి విదియ రాత్రి తెల్లవారుజామున) గం 5.32 నిలం వరకు తర్వాత తదియ తెల్లవారి ఉదయం గం 6.18 నిలంవరకు తర్వాత కృత్తిక నక్షత్రం సాయంత్రం గం 6-12 నిలం నుండి గం. 7.48 నిలం వరకు.

దినమంతయు సర్వసాధారణముగా శుభము.

ఉదయము కొనవ్యాపారముల ప్రారంభమునకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, శుభము.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూములు కొనుగోలు చేయుటకూ, ప్రయాణములకూ, బహిరంగప్రదేశాలకూ శుభము

వ్యాపార రంగము- నెండి బంగారములు పొగులు, షేర్ధర పెరుగును. మూనెలు, మూనె గింజలు, పత్తి, జనపనార యథాతథముగా నుండును.

# ఆంధ్రభూమి

శుక్రవారం, నవంబర్ 1

## మూన్నాళ్లముచ్చటేనా?

ఫైళ్ళపైళ్ళార్భటులతో ప్రారంభమైన "స్మగ్లర్ల దిగ్బంధం" ఉద్యమం ఒక్కసారిగా దప్పగా చల్లారిపోయినట్టు కనిపిస్తున్నది. ప్రస్తుతం ఉండి ఉండి ఒకటిన్న పార్టు మినహా దాని గురించి ఎటువంటివైనమూ తెలియడం లేదు:- సెప్టెంబరులో ఉప్పెన వలె లేచిన ఉద్యమం మూడు నాలుగు వారాలపాటు ఉధృతంగా కొనసాగినట్లు దేశానికి స్ఫురింపజేసింది:- ఎక్కడవడితే అక్కడ దాడులు జరిగాయి:- ఎక్కడ వెతికితే అక్కడ బిలబిలమంటూ స్మగ్లర్లు పైకివచ్చారు:- వార్తా పత్రికల నిండా అవే వార్తలు:- పాఠకులను ఇంచుమించుఉక్కిరి బిక్కిరిచేసాయి:- తక్కిన పరిణామాలన్నీ వెనక్కుపోయాయి:- ఓహో, స్మగ్లర్లగురించి రసవంతమైన కథలు, గాథలు ప్రచురితమైనాయి:- వాళ్ల అపారసంపద గురించీ దేవేంద్ర వైభవతుల్య జీవితం గురించీ సంచలనంలో వాళ్ల పరువు ప్రతిష్ఠలగురించీ వ్యాఖ్యానాలు పసందుగా వర్ణించారు:- ఇన్నాళ్లకు ప్రభుత్వం కదిలిందని, అందరూసంతోషించారు:- జగన్నాథ రథం ఇంక ఆగదన్నుకొన్నారు:- ప్రభుత్వం వజ్ర సంకల్పంతో స్మగ్లర్లను తుడిచి వేస్తుంది:- తదనంతరం తక్షిణ సంఘటనలు వెల్లువల్ని అణచివేస్తుంది. సరకు దొంగ నిల్వలు చేసే పెద్దల్ని బ్లాక్ మార్కెట్ మాన్యుల్ని వెతికిపట్టుకుంటుంది. దేశాన్ని అవహించిన అవినీతి మందుతెరలు పటాపంచలవుతాయని ప్రజలు సంబరపడ్డారు:- అందరూ పాలకుల్ని వేనోళ్ళ కొనియాడారు:- విదేశ వస్తువ్యామోహం బాలా చెడ్డదని మాన్యులు ఎలుగెత్తి మోషించారు:- కొంత మంది దేశభక్తులకు హఠాత్తుగా గాంధీజీ సైతం జ్ఞాపకానికి వచ్చారు:- అలనాడు మహాత్ముడు ప్రబోధించిన స్వదేశీ ఉద్యమాన్ని తలచుకొని కొందరు మురిసిపోయారు:- అప్పటి ఆర్థికశాఖా స్టేట్ మంత్రి శ్రీ కె ఆర్. గణేశ్ గారు "స్మగ్లర్లారా కబడ్దార్!" అని హెచ్చరించారు:- స్మగ్లింగ్ వ్యాపారాన్ని కూకటివేళ్లతో పీకివేస్తామన్నారు.

అకస్మాత్తుగా లేచిన కెరటం అంత అకస్మాత్తుగానూ అదృశ్యమైంది:- ప్రస్తుతం ఆ కార్యక్రమం ఏ మటుకో ఎవరికి తెలియదు:- గణేశ్‌గారిని వేరొక శాఖకుమార్చివేసారు:- ఇంతటితో ఒక అధ్యాయం ముగిసింది. రెండవ అధ్యాయం చూడబోతే, "ఇంతే సంగతులు, చిత్తగించవలెను" అన్నట్టుగా ఉంది:- పత్రికలకుకూడా స్మగ్లింగ్ గురించిన ఆసక్తి సన్నగిలింది. ఉద్యమం భీకరంగా నడిచిన సమయంలో చిన్నా పెద్దా అందర్నీ కట్టడి బాధ్యతా సుమారు వందమంది స్మగ్లర్లను అధికారులు నిర్బంధంలోకి తీసుకొన్నారు:- అక్కడక్కడ జైళ్లలో వారికి వసతి ఏర్పాటు చేసారు:- చెరసాలలో మరానా స్మగ్లర్లకు షోడశోపచారాలు లభిస్తున్నాయని అప్పట్లో పత్రికలే ప్రకటించాయి:- అవునుమరి:- వాళ్లు సాదారకంనేరస్థులు కాదు:- వాళ్ల లో కొందరికి స్మగ్లింగ్ వ్యాపారంవల్ల నెలకు 3 కోట్ల రూపాయల ఆదాయం వస్తుందట:- అలాంటి గొప్ప వారికి రాజోచిత మర్యాదలు చేయాలిగదా! వాళ్ళను పోలీసు లాకప్‌లోకి తీసుకువెళ్ళి ప్రశ్నలు వేసిన సంఘటన ఒక్కటికూడా లేదు:- ప్రస్తుతం దర్యాప్ ఏ స్థితిలోఉందో వాళ్ళనుఎన్నటికైనా- న్యాయస్థానంలో విచారణకు పెడతారో లేదో తెలియదు:- ఇంతవరకు జరిగిన "స్మగ్లింగ్ దిగ్బంధం" కార్యక్రమాన్ని అసాంతం క్రోడీకరిస్తూ పూర్వాపరాలు తెలియజేస్తూ, సమీక్ష ప్రకటించాలనే సంకల్పం ఒక్క పత్రికకు కూడా రాలేదు:- సమస్తమూ గుంభనంగా ఉంది.

ఈ లోగా కొత్త పరిణామం వచ్చింది:- అంతరంగిక భద్రతా చట్టం క్రింద నిర్బంధితుడైన ఒక స్మగ్లరు పెట్టుకున్న రిట్ దరఖాస్తును గుజరాత్ హైకోర్టు ఆమోదిస్తూ అతడి నిర్బంధం వెల్లనేరదని తీర్పు చెప్పింది:- గతంలోచేసిన స్మగ్లింగ్ నేరాలకు అంతరంగిక భద్రతాచట్టం వర్తించనేరదనీ, ముందు చేయబోయే నేరాలకు మాత్రమే వర్తిస్తుందనీ నిర్ధారించింది:- దీంతో వ్యవహారం కొత్తమలుపు తిరిగింది:- ముందు ఎవరు స్మగ్లింగ్ చేయబోతారో అధికారులకు ఇప్పుడే ఎలా తెలుస్తుంది:- తీర్పువల్ల కొత్త సమస్యలు వస్తాయి:- స్మగ్లర్ల నిర్బంధ ప్రయత్నాలుముందుకు సాగడానికి వీలులేని పరిస్థితి ఏర్పడుతుంది.

దశాబ్దాల తరబడి స్మగ్లింగ్ వ్యాపారం నిరాటంకంగా సాగుతున్నా దాన్ని అరికట్టడానికి సరైన చట్టాలులేవని ఇంత కాలంగా ప్రభుత్వం సాకులు చెపుతూవచ్చింది:- అదొక ఆశ్చర్యం:- నిజానికి కేంద్రానికి అంతులేనన్ని అధికారాలు ఉన్నాయి:- బ్రిటిష్‌వారి కాలం నాటి ప్రత్యేక చట్టాలన్నీదాదాపు మన ప్రభుత్వంకూడా శిష్ట స్మృతిలో చేర్చింది:- అంతరంగిక భద్రతాచట్టంక్రింద పారిశ్రామిక కార్మికులన్నూ మధ్యతరగతి ప్రభుత్వ ఉద్యోగులనూ రైల్వే సిబ్బందినీ అరికి అసువ్రతి నస్సులనూకూడా నిర్బంధంలోకి తీసుకొన్నారు:- ఆర్థిక పరమైన నేరాలకుగాను ప్రత్యేక చట్టాలు అవసరమని లా కమిషన్ వారు 1972 లోనే ఒక నివేదిక సమర్పించారు:- కేంద్ర ప్రభుత్వానికి 1974 సెప్టెంబర్ వరకు కదలిక రాలేదు:- మొన్న సవరించిన అంతరంగిక భద్రతాచట్టంకూడా స్మగ్లర్ల నిర్బంధానికి మాత్రమే అనుమతినిస్తుంది:- వాళ్ళను కోర్టులో హాజరుపరచి విచారణ జరపడానికి ఏమిచేయాలో, ఏ చట్టాలను అనుసరించాలో ఇంత వరకు ఇదమిత్థంగా తేలలేదు:- నక్సలైట్లవంటి రాజకీయ ఆందోళన కారుల్ని నిర్బంధించడానికి అంతరంగిక భద్రతాచట్టం ఉపయోగిస్తుందిగాని స్మగ్లర్ల విషయంలో అంతఉపయోగకరంగా లేనట్టేకదా:- ఆర్థిక రంగంలో సమస్త రకాల అక్రమాలూచేసి జాతీయ ఆర్థిక వ్యవస్థను దెబ పురుగులవలె దొలిచివేస్తున్న ఘరానా ప్రజాశత్రువులు స్వైర విహారం చేయగలుగుతున్నారు:- దేశ సంపదను అక్రమంగా దోచుకొంటూ కోట్లాది ప్రజలను కటిక దరిద్రంలో పడవేస్తున్నారు:- చూడగా చూడగా స్మగ్లర్ల దిగ్బంధం అనేది మూన్నాళ్ల ముచ్చటే అనిపిస్తున్నది.

# పొదుపు ఉద్యమంద్వారా ప్రణాళికకు ఇతోధికంగా వనరుల సేకరణ

### ఆర్థికమంత్రి రంగారెడ్డి సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 31

రాష్ట్ర పత్రికా బడ్జెట్‌లో వనరుల లోటు భర్తీచేయడానికి పొదుపు ఉద్యమం ద్వారా నిధులు సమకూర్చుకోవడానికిగాను విశేషంగా కృషిచేయాలని ఆర్థికమంత్రి శ్రీ పి రంగారెడ్డి పేర్కొన్నారు

ప్రణాళిక మొదటిసంవత్సరం బడ్జెట్‌లో 40 కోట్లు లోటు ఉన్నదని దీనిలో కొత్త పన్నుల ద్వారా 18 కోట్లు భర్తీచేయగా ఇంకా 22 కోట్లు లోటుఉన్నదని శ్రీ రంగారెడ్డి అన్నారు జూబిలీహాలులో నేడు పొదుపు దినోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్రంలో పొదుపు ఉద్యమం ద్వారా సేకరించే మొత్తంలో 66 శాతం బడ్జెట్ లోటు భర్తీకి ఇవ్వజూపినట్లు కేంద్రంఅంగీకరించినదని శ్రీ రంగారెడ్డి చెప్పారు. రాష్ట్రంలోపొదుపు ఉద్యమంద్వారా ఎక్కువ నిధులు సేకరించడానికి కృషిచేయాలని మంత్రి అధికారులను అనధికారులను కోరారు.

జిల్లాకలెక్టర్ శ్రీ సుశీల్‌కుమార్ జాయింట్ డైరెక్టరు ఉపద్యమసంస్థ ప్రాంతీయ డైరెక్టర్ శ్రీ సిద్దికీ రాష్ట్రకమిషనర్ శ్రీ సిన్హా కూడా పాల్గొంటారు.

## 'ఆకాశవాణి'లో నేటినుండి జిల్లాల వార్తాలేఖ

హైదరాబాద్, అక్టోబర్ 31

ఆకాశవాణి హైద్రాబాద్ కేంద్రం ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినమైన రేపటి నుండి జిలాలవార్తాలేఖను ప్రసారంచేయనుంది రోజూవిడిచిరోజూ దీన్ని ప్రసారంచేస్తారు ఉదయం 6.55 గంటలకు ఇది ప్రసారమవుతుంది ప్రసారపు వ్యవధి ఐదు నిమిషాలు

ఈ లేఖలోజిల్లాలోని అభివృద్ధికార్యక్రమాలు, సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలకు చెందిన అంశాలు ఉంటాయి

విజయవాడ, విశాఖపట్టణం కేంద్రాల నుండికూడా దీన్ని వినవచ్చు.

## తాండవ ఆయకట్టు ప్రాంతానికి నీరు: మంత్రి స్పష్టీకరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 31

తాండవ రిజర్వాయర్ ఆయకట్టు ప్రాంతానికి వలసిన నీరును తుపంపు కాలానికి విడుదల చేస్తారని మధ్యతరగతి నీటి పారుదల శాఖమంత్రి వి.కృష్ణమూర్తి నాయుడు నేడు స్పష్టం చేశారు.

కొన్ని పత్రికలలో చెలువడిన వార్తను ఈ రిజర్వాయర్ ఆయకట్టును స్థిరీకరించడంలో ప్రస్తుతం దీనిక్రింద సాగవుతున్న భూముల ప్రయోజనాలను ప్రభుత్వం విస్మరించలేదని శ్రీకృష్ణమూర్తి నాయుడు స్పష్టం చేశారు

ప్రస్తుతం తాండవ రిజర్వాయర్‌క్రింద సాగయ్యే 23వేల ఎకరాలభూమికి వాడగువందల క్యూసెక్కుల నీరు కావాలని ఈ నది మొత్తం పదివాహక ప్రాంతం 570 చదరపు మైళ్ళలో తుంగభద్రాయల్ ఎగువనగల ప్రాంతం 170 చదరపు మైళ్ళని రిజర్వాయర్ దిగువనకల ప్రాంతాన్ని దృష్టిలోకి తీసుకొంటే ప్రస్తుత ఆయకట్టు ప్రాంతానికి 35 క్యూసెక్కుల నీరు పరవరాలేనే కాలువని ఈమేరకు నీరునువంటకాలం పొదుపుగా విడుదలచేస్తారని మంత్రి తెలిపారు.

తాండవ రిజర్వాయర్ దిగువనకల ఆయకట్టు ప్రాంతంలో పరిపాటు నాటడం పూరి అయినదని, తాండవ రిజర్వాయర్‌లో నీరు నిలువచేయడంవల్ల ప్రస్తుత ఆయకట్టుకు నష్టం కలుగుతున్నదని వెలువడిన వార్త పరికాదని మంత్రి తెలిపారు.

## బంగ్లాదేశ్ సందర్శనకు ఫోర్డ్‌కు ముజీబ్ ఆహ్వానం

ఢాకా, అక్టోబర్ 31 (పి టి ఐ)

అమెరికా అధ్యక్షుడు గెరాల్డ్ ఫోర్డు వచ్చే సంవత్సరం బంగ్లాదేశ్ సందర్శిస్తారని బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి డాక్టర్ కమల్ హుస్సేన్ చెప్పారు.

బంగ్లాదేశ్ సందర్శనకై అమెరికా అధ్యక్షుడు గెరాల్డ్ ఫోర్డుకు బంగ్లాదేశ్ ప్రధాని శ్రీ షేక్ ముజిబుర్ రహమాన్ ఆహ్వానం పంపారని, అమెరికా విదేశాంగశాఖ కార్యదర్శి డాక్టర్ హెన్రీకిసింజర్‌తో సంభాషణ సమయంలో ఆయన ఆహ్వానం అందజేశారని ఒక ప్రకటనలో తెలియజేసింది

## అదనపు ఉత్పత్తులు ప్రభుత్వ పరంగా పంపిణీకి సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

జనంతపగర్, అక్టోబర్ 31

ఉద్యోగులు విద్యుత్కుకి పై అంశాలను తొలగించారు గనుక సిమెంటు కాగితాల మిల్లులవారు ఉత్పత్తులను పెంచి ఎక్కువగా ఉత్పత్తిచేసిన సరుకును ప్రభుత్వపరంగా పంపిణీ చేయడానికి ఇవ్వాలని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నిన్న ఇక్కడ సూచించారు

కేశోరామ్ సిమెంట్‌ఫ్యాక్టరీ ఉత్పత్తి చేసే సిమెంటుకు 25మంది విద్యావంతులైన నిరుద్యోగులను స్టాకిస్టులుగా నియమించి పరిశీలించాలని అధికారులు ఆదేశించారు. కొత్త పథకానికి పార్టు-బోర్డును చేస్తూ ముఖ్యమంత్రి పై విధంగా అన్నారు

అనవసర ఉత్పత్తులను ప్రభుత్వపరం చేసే ఇదే పద్ధతిలో ఆ సరుకును పంపిణీ చేయడానికి ఏర్పాట్లుకావించి ఉపాధి కార్యాలను కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన సూచించారు

ప్రైవేట్, పబ్లిక్‌రంగాలలోనూ, ఉమ్మడిరంగాలలోనూ పరిశ్రమలను వెంకట్టడానికి ముందుకువచ్చే వారందరికీ ప్రభుత్వం సహాయం చేస్తుందని శ్రీ వెంగళరావు అన్నారు

వ్యవసాయశాఖమంత్రి శ్రీ దొడ్డారావు సభకు అధ్యక్షతవహిస్తూ బాక్‌మార్కెటింగ్ నిరోధానికి కఠినచర్యలు తీసుకోవలని సూచించారు

సమ్మె చేసిన కార్మికులపట్ల మేనేజ్‌మెంట్లు కఠినసాధించే వైఖరిని అనుసరించరాదని ఆయన హితవు చెప్పారు

సమ్మె అయిదాన్ని విచక్షణాహితంగా ప్రయోగించరాదని ఆయన కార్మికులకు సలహాఇచ్చారు.

# పాక్, బంగ్లా విభేదాల పరిష్కారానికి కృషి

### ఢాకానుండి కరాచీవెళ్లేముందు పత్రికా గోష్ఠిలో కిసింజర్ ప్రకటన

ఢాకా, అక్టోబర్ 31 (రాయిటర్)

అమెరికా విదేశాంగశాఖ కార్యదర్శి డాక్టర్ హెన్రీకిసింజర్ శుక్రవారం ఉపఖండంలోపర్యటనలోదివిరిదశగా పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌కు బయలుదేరి వెళారు

బంగ్లాదేశ్, పాకిస్తాన్‌మధ్యపరిష్కారం కాకుండా ఉన్న విభేదాలపై మరింతగా ప్రాంరంభించే అవకాశాలను గురించి పాకిస్తాన్ నాయకులతో చర్చిస్తానని డాక్టర్ కిసింజర్ ఇక్కడ సూచించారు.

బంగ్లాదేశ్ నాయకులతో మూడుగంటల సేపు చర్చలుజరిపిన అనంతరం డాక్టర్ కిసింజర్ పత్రికా ప్రతినిధులతో మాటాడుతూ బంగ్లాదేశ్ పాకిస్తాన్‌మధ్య గల విభేదాలను గురించి బంగ్లాదేశ్ నాయకులతో చర్చించానని, ఇస్లామాబాద్ నాయకులతో కూడా ఈ విషయాలనుగురించి చర్చిస్తానని అన్నారు.

డాక్టర్ కిసింజర్ బంగ్లాదేశ్ ప్రధాని షేక్‌ముజిబుర్‌రహమాన్ విదేశాంగ మంత్రి డాక్టర్ కమాల్‌హుస్సేన్‌లతో అధికారపూర్వకంగా చర్చలుజరిపిన సందర్భంగా బంగ్లాదేశ్‌కు ఆహారపదార్థాల సరఫరా అభివృద్ధి రుణాల విషయంలో అమెరికా చేయగలిగిన సహాయమంతా చేస్తుందని హామీ ఇచ్చారు గతకొదినాలల్లో బంగ్లాదేశ్‌లో వరదలవల్ల ఆహారపదార్థాల కొరతవల్ల పలువురు మరణించిన పరిస్థితి దృష్ట్యా అమెరికా మరో లక్షటన్నుల గోధుమలను బంగ్లాదేశ్‌కు సరఫరా చేస్తుందని అమెరికా సహాయమంత్రి విన్నారాతి ప్రకటించింది

ఇప్పటికే 6 వందల మిలియనడాలర్లకు మించిన సహాయం అమెరికానుండి లభించడం పట్ల బంగ్లాదేశ్ సంతృప్తిని వ్యక్తం చేసింది

నేడు పాకిస్తాన్‌లో డాక్టర్ కిసింజర్: పాక్ ప్రధాని భుట్టో మధ్యజరిగే చర్చలో పాకిస్తాన్ స్వాతంత్ర్యం భూభాగ పరిరక్షణ అమెరికా విదేశీక విధానంలో ప్రాముఖ్యత వహిస్తాయన్న విషయంపై అమెరికానుండి సృష్టీకరణను గురించిన పనికూడా రాబట్టుకునేతమ ప్రతినిధి తెలియజేశారని పాకిస్తాన్ రేడియో నేడు ప్రకటించింది

### అమెరికా పత్రికల వ్యాఖ్య

డాక్టర్ కిసింజర్ చారిత్రక పర్యటనపై అమెరికాలోని రెండు ప్రముఖ పత్రికలు సంపాదకీయాలు రాస్తూ కిసింజర్ భారత్ పర్యటన ఉభయ దేశాలమధ్య సంబంధాలు మెరుగు కావడానికి దోహదం చేసిందని పేర్కొన్నారు

ఎమర్జెన్సీ పరిస్థితి పెరగకుండా చూడడంలో ఇందిరా తోడ్పాటు భారత ఆర్థిక విధానం, పరిపాలన అవార సమస్యలకు పైచెప్పబడ్డ పత్రికలసంపాదకీయాలు ప్రాముఖ్యం ఇవ్వగా, రెండు పెంచి పత్రికలు మాత్రం దక్షిణ ఆసియాలో అమెరికా తన పలుకుబడిని పెంచుకొనడానికి ఈ పర్యటన దోహదంచేసిందని తమ సంపాదకీయాలలో వ్యాఖ్యానించాయి

అమెరికాలోని పత్రికలన్నీ డాక్టర్ కిసింజర్ ఢిల్లీ పర్యటనానంతర- విడుదలైన సంయుక్త ప్రకటనలోని ముఖ్యాంశాలను మొదటి పేజీలో ప్రకటించాయి. అయితే అమెరికా నుండి ఇండియాకు సహాయం కొనసాగుతున్న ఆహారధాన్యాల పరిమాణాన్ని కొన్ని పత్రికలు 6 లక్షల టన్నులని తెలియజేయగా ఒక పత్రిక మాత్రం 10 లక్షల టన్నులకు మించి ఉంటుందని అధికార వర్గాలద్వారా తెలియవచ్చినట్టు ప్రకటించింది

అమెరికా నుండి పాకిస్తాన్‌కు అయుధాల సరఫరాకు వస్తుతంలో ఎట్టి అవకాశము లేదని అనేక పత్రికలు రాయగా, వాషింగ్టన్ పోస్టు పత్రిక మాత్రం కొంత కాలం తర్వాత అమెరికాతిరిగి పాకిస్తాన్‌కు ఆయుధాలు సరఫరా చేసే అవకాశం లేకపోలేదని రాసింది

భారత ఉపఖండంలో అమెరికా విదేశాంగ శాఖ మాజీ కార్యదర్శి డల్లెస్ అనుసరించిన విధానానికి స్వస్తి చెప్పినట్టు డాక్టర్ కిసింజర్ పర్యటన తెలియ జేస్తున్న భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ కిసింజర్ అనుసరిస్తున్న విదేశీక విధానం ఇండియా పాముఖ్యాన్ని సామాన్యపాయికి తగించి వేసుందని భయపడుతున్నారని అమెరికా పత్రిక "వాల్టమార్ పస్" వ్యాఖ్యానించింది

దక్షిణఆసియాలో ప్రభుత్వ విధానాలలో మార్పుదృష్ట్యా కిసింజర్ భారత పర్యటన ప్రముఖమైనదే అయితే ఇది ఇండియా ఇరాన్‌లపట్ల మాత్రమేకాక పాకిస్తాన్, బంగ్లాదేశ్, రష్యా చైనాలతో సంబంధాల మెరుగుదల విషయంలో కూడా వర్తిస్తుంది అని క్రిస్టియన్‌సైన్స్ మానిటర్ పత్రిక రాసింది

## కొల్లేరు సరస్సుక్రింది భూములను పేదలకు పంచాలని విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబర్ 31 (పి టి ఐ)

కృష్ణా గోదావరి జిలాలోని కొల్లేరు సరస్సు క్రింది భూములను తుపతి లేని పేదలకు పంచిపెట్టే ఏర్పాట్లు చేయాలని పార్లమెంట్ సభ్యుడు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుకు విజ్ఞప్తి చేశారు.

కొల్లేరు పదస్సుక్రింద 45 వేల ఎకరాల భూమి పశ్చిమ గోదావరి జిల్లాలోనూ 15 వేల ఎకరాల భూమి కృష్ణా జిలాలోనూ ఉన్నదనీ ఈ భూములను సాగుసాగు చేసిన పక్షంలో ఏడాదికి 10 లక్షం బస్తాల ధాన్యం ఉత్పత్తి కాగలదనీ శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

కొల్లేరు ప్రాంతంలో వినోదయాత్ర కొరకాలు మత్స్య పరిశ్రమ అభివృద్ధికి ఉన్న అవకాశాలు దృష్ట్యా ఒక అభివృద్ధి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలన్నీ ఈ ప్రాంతం అభివృద్ధికి ప్రస్తుత బ్యాంకు నుండి నిధులకై ప్రయత్నించాలనీ ఆయన సూచించారు

ముఖ్యమంత్రి తర్వాత ఈ ప్రాంతం సందర్శించి తగు చర్యలు తీసుకుంటారని విశ్వసిస్తున్నానని ఆయన అన్నారు.

# స్లిప్ పద్ధతికి లిఖిత పూర్వకంగా సమ్మతి

### ఇండియన్ పైలెట్స్ గిల్డ్ తీర్మానం

బొంబాయి, అక్టోబర్ 31 (పి టి ఐ)

మూడునెలకాలం కొనసాగిన పైలట్ల సమ్మెకు దారితీసిన స్లిప్ సిస్టమ్ విషయంలో యాజమాన్యం కోరిన రీతిలో లిఖిత పూర్వకంగా సమ్మతి తెలియ పరచడానికి ఇండియన్ పైలట్స్ గిల్డ్ నేడు నిర్ణయించింది

లిఖిత పూర్వకంగా ఈ అంగీకారాన్ని గిల్డ్ అధ్యక్షుడు కెప్టెన్ ఎస్ ఎస్ నాగకర్ణి రాజీనామా చేశారు

తొమ్మిది వందల డిసెంబరులో కూడా ఆయనకు ఈ సమాచారం విజప్తి చేసింది

పైలట్ల సమ్మె కాలంలో ముసివేసిన కొన్ని విభాగాలు రేపటినుండి తిరిగి తెరవనున్నట్లు ఎయిర్ ఇండియా యాజమాన్యం ప్రకటించింది

పైలట్ గిల్డ్ అధ్యక్ష పదవికి కెప్టెన్ ఎస్ ఎస్ నాగకర్ణి రాజీనామా చేశారు

## మహబూబ్ కాలేజి హైస్కూల్ మాజీ ప్రిన్సిపాల్ వీరాస్వామి మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, అక్టోబర్ 31

సికింద్రాబాద్ మహబూబ్ కాలేజి హైస్కూల్ రిటైర్ ప్రిన్సిపాల్ బి వీరాస్వామి నేడు ఇక్కడ గాంధీఆస్పత్రిలో గుండెపోటువల్ల మృతి చెందారు ఆయన వయస్సు 60 సంవత్సరాలు.

శ్రీ ఆంధ్రభూమి

# 5వ పాకీ టెస్ట్ పోటీలో 3 గోల్స్‌తో అభిలాసియా జట్టు ఘనవిజయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 31

సుమారు 60వేల మందికిపైగా ప్రేక్షకులతో కిక్కిరిసిపోయిన లాల్‌బహాదుర్ స్టేడియంలో వేడెక్కుడ హాకీ 5వ టెస్ట్ పోటీలో అభిలాసియా జట్టు భారతజట్టును 3.0 గోల్స్‌తో ఓడించింది

ఆటలో ప్రథమార్థం అత్యంత నిరుత్సాహకరంగా సాగినా, ద్వితీయార్థంలోనే ఆసియాజట్టు మూడు గోల్స్ చేయడంతో ఆట రక్తి కట్టింది

విరామానికి పూర్వం జరిగిన ఆటలో ప్రకాశస్ఫూర్తిమైన సమన్వయం కానరాలేదుకాని ఆ పిమ్మట అభిలాసియా జట్టు క్రీడాకారులు విజృంభించి ప్రస్తుత టెస్ట్‌పోటీలలో ఓటమి నెరుగని తమ రికార్డు నిలబెట్టుకొన్నారు

సమీక్షల్లా, రషీద్‌ల జంట ఎత్తుగడ వలించడంతో అసియా జట్టు తొలిగోలు చేసింది ఆట ప్రథమార్థంలో ఎంతో నైపుణ్యంతో భారతజట్టు గోల్‌ను కాపాడిన గోల్‌కీపర్ జాన్ కొరియాబారి ఆకస్మికదాడి నుండితప్పుకోలేక పోయాడు అతడికి వారు ఆ అవకాశమే ఇవ్వలేదు.

ఆట ప్రథమార్థంలో భారత ఆటగాడు జగీర్‌సింగ్ చొరవవల్ల, నిస్పృహయైన సమీక్షల్లా ద్వితీయార్థంలో తమవరోధాన్ని అధిగమించి తన నైపుణ్యాన్ని ప్రదర్శించాడు

అభిలాసియా జట్టు భారత జట్టు కన్నా ఎంతో ఆదిక్యత కలిగినదైనా రైట్‌బ్యాక్ మంజూర్ లెప్‌బ్యాక్ సుర్జిత్ ఏడు పెనాల్టీ కార్నర్లను వృథా చేసుకొన్నారు

ఆట ద్వితీయార్థంలో 26వ నిమిషంలో సుర్జిత్‌సింగ్ పెనాల్టీకార్నర్ ఉపయోగించి ఇండియా భారతజట్టు గోల్‌లోకి పంపాడు.

అలాగే భారతీయ ఆటగాళ్ళు కూడా తమకు లభించిన మూడు పెనాల్టీ కార్నర్లను కూడా సద్వినియోగం చేసుకోలేక పోయారు

ఎడుటిపక్షం తుపానులా విరుచుకు పడుతున్నా, భారతజట్టుకు ఛెందిన బల్జీత్‌సింగ్ ఓంకార్‌సింగ్ మిదలకిందూ తీవ్రంగా సమఉలాబస్లాహుదీన్‌ధాటివిఎంతోచాకచక్యంతో ప్రతిఘటించారు అయితే అసియాజట్టు కెప్టెన్ అయిల్‌పాల్ వారి ప్రతిఘటనను వమ్ముచేసి తమ ఇద్దరు పార్శ్వదళాల ప్రవీణుడ్, రషీద్‌లకు పదే పదే బంతి అందించారు.

ఇండియన్ ఫార్వర్డ్‌లలో అవిధమైన సమన్వయ కృషి కానరాలేదు పిలిప్ యధాశక్తిగా కృషిచేసినా గోవింద మామూలుగా చూపే చురుకుదనం ప్రదర్శించలేదు

ద్వితీయార్థంలో లెఫ్ట్ ఆడిన సమీక్షల్లా మహబూబ్ తోడ్పాటుతో భారతజట్టును నిస్సహాయులుగా చేశాడు. ఉద్దండుడైన అస్లమ్ షేర్‌ఖాన్ జట్టు ఎంతో నిరాశ కలిగించింది

మొదటి గోల్ తర్వాత 18నిమిషాలకు రెండవ గోల్ అయింది.అజీత్‌పాల్ రెండవ గోల్ చేశాడు మరో నిమిషంలోపే సుర్జిత్ పెనాల్టీ కార్నర్‌ను పద్వినియోగ పరుచుకొని మూడవగోల్ చేశాడు

## నగరంలో నేడు

పాయంత్రం 6గంటలకు సుల్తాన్ బజార్ డాక్టరవర్‌వద్ద తెలంగాణా ఎన్ జి. వోల సంఘం అధ్యర్యాన "విరసనదినం" పర జరుగుతుంది.

* * *

పమతా రచయితల సంఘం ఆధ్వర్యాన ఉదయం 8 గంటలకు బేగంపేట్ శ్యామ్‌లాల్ బిల్డింగ్స్‌లోని "సమతా వికాస్"లో ఆంధ్ర ప్రదేశ్ అవతరణోత్సవం శ్రీ ఎస్. మహబూబ్ అధ్యక్షతన జరుగుతుంది.

## జిల్లా కాంగ్రెస్ సభ్యుల జాబితా

(1వ పేజీ తరువాయి)

దేశ్వరరావు, ఎమ్ ఎ ఖాన్, ఎస్. బాబుదాస్ ఇ మహంతాజీ నారాయణరావు మహేందర్, వెంకటేశ్వరయాదవ్, వెంకటస్వామి, ఎమ్ జంగారెడ్డి, కె. వి. పుండరీనాథ్ జి ప్యాసి, సి. ఆర్. కృష్ణారావు, శివప్ప హరిశ్చంద్రర్ డి. యాదవరావు, ప్రొఫెసర్ ఆదమ్స్, పి ఉమామహేశ్వరరావు జావర్ అలీ, శ్రీరాములు, ఆమ్ దయాల్, మహబూబ్ అలీ, పాపుమంతరావు డి. వెంకటేశం, సత్యనారాయణ, బాగ లింగం, వి కేవన్, సికందర్ పూరి, శ్యామ సుందర్, అల్తాఫ్‌హుసేన్, అన్నం విశ్వనాథం, సి రామరాజు, మోహన్‌రావు, పెమ్మరాజు వెంకటరావు, దెన్నకేశవరావు, సి. మల్లారెడ్డి, కె శేషగిరిరావు కొంపల్లి నరహరిరావు, జమాదారి, పండిత్ తుల్జారామ్ విద్య, వి బాలరాజయ్య,ధనపతి లక్ష్మీజీ,పొమాపోసు వెంకటేశం, వెంకటసూరిశాస్త్రి, జకానంద, బుద్ధిరాజు రాజధూపనరావు, గాదెపల్లి జగన్నాథం, బిందిగ బాలకేవన్, కె దుర్గయ్య, సి నారాయణ్, పి జగన్నాథం, అస్గర్ హుసేన్, కె. కొండలరెడ్డి ప్రభృతి గొయెల్, ఎ రం, రంగనాయకులు, పి. సత్యనారాయణ్ కె. హనుమంతరావు, రహీమ్‌ఖాన్, సాగప్ప, అల్లాడి వెంకయ్య, దస్సగిరి అమ్మ, ఎన్.వి రమేశ్‌బాబు, దరాబంద్, ఎ కృష్ణ, ముత్తమయ్యగౌడ్, ఎమ్ ప్యాసి, జి సంజీవరెడ్డి, వి. బాలకేవన్, మహమ్మద్ జమాలుద్దీన్ కాపాల్, మజీద్ అరిఫ్ మహమ్మద్ఇ బహీంమండి, మీర్లాలయక్ అలీబేగ్, రషీద్,మహమ్మద్ హమీద్ అలీ, ఎమ్. రామమోహన్‌రావు ఎస్ పి రాధాకృష్ణ, శ్రీపతులు తుమ్వర్ రాజి దేవమణి పహబూబ్ అహమద్, డాక్టర్ సత్యవతిశర్మ, జమాలాపురం రాజ్యలక్ష్మమ్మ, కె అంజమ్మ, దేవకొండ సూరమ్మ, వి. కస్తూరిబాయి,సలీమ్ అప్రాన్

## హిందూస్థానీ గాయని బేగమ్ అక్తర్ మృతి

అహ్మదాబాద్, అక్టోబర్ 31

(పి టి ఐ)

